# వ్యవసాయ సాగుపై పిఎన్‌బి అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాలపై అవగాహన కల్పించేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతులతో బ్యాంకు సంబంధాలను బలోపేతం చేయడం, వ్యవసాయ రంగానికి ఆర్థిక సహాయ కార్యక్రమాలను అందించడం అనే లక్ష్యాలతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్‌లో శనివారం వ్యవసాయ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. బ్యాంకుకు చెందిన ప్రముఖులు, సీనియర్ అధికారుల సమక్షంలో వ్యవసాయ అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. వ్యవసాయ వృద్ధి, గ్రామీణ శ్రేయస్సు, ఆర్థిక సమ్మిళితం పట్ల బ్యాంక్ యొక్క నిబద్ధతను ప్రముఖులు నొక్కి చెప్పారు. పంజాబ్ జాతీయ బ్యాంక్ అందించే వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, పథకాలపై హైదరాబాద్ సర్కిల్ కార్యాలయానికి చెందిన గణేష్ ఒక వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను అందించారు. ఈ సమావేశంలో రైతులు, వ్యవసాయ పారిశ్రామిక వేత్తలు, అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు మద్దతుగా రూపొందించిన ప్రత్యేక బ్యాంకింగ్ పరిష్కారాలను ప్రముఖంగా ప్రస్తావించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం: 06/2026
తేది: 08.05.2026
స్టోర్స్ సామాగ్రి సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

కింది టెండర్లు ఆన్‌లైన్‌లో జారీ చేయబడ్డాయి. టెండర్లు దాఖలు చేసేవారు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవలసిందిగా కోరడమైనది. టెండర్ వివరణ, పరిమాణం, EMD (ముందస్తు ధరావత్తు), SD (భద్రతా ధరావత్తు) వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు. చేతితో (మాన్యువల్‌గా) సమర్పించిన ఆఫర్లు ఆమోదించబడవు. తపాలా ద్వారా పంపే ఆఫర్లు పరిగణనలోకి తీసుకోబడవు. టెండర్ గడువు తేదీన 14:30 గంటలకు టెండర్ స్వీకరణ ముగుస్తుంది. "అన్ని స్వదేశీ బిడ్ల విషయంలో, EMDని www.ireps.gov.inలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుంది."

క్ర.సం.: 01 టెండర్ సంఖ్య & గడువు తేదీ: LH265680, 25.05.2026 సంక్షిప్త వివరణ: 24 పిన్ హెవీ డ్యూటీ కనెక్టర్ RDSO/Pe/Spec/AC/0061-2005
క్ర.సం.: 02 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 60265952, 01.06.2026 సంక్షిప్త వివరణ: RDSO డ్రాయింగ్ నం. T-023(M) ప్రకారం స్ఫెరికల్ వాషర్ల కొనుగోలు
క్ర.సం.: 03 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 6026PT016, 10.06.2026 సంక్షిప్త వివరణ: Anti-creep Device TWS T-8782 & T-8783 కోసం ధర ఒప్పందం
క్ర.సం.: 04 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66266199, 09.06.2026 సంక్షిప్త వివరణ: Plasser తయారీకి చెందిన ట్రాక్ మెషీన్ విడిభాగాలు
క్ర.సం.: 05 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 25264508, 28.05. 2026 సంక్షిప్త వివరణ: మెరుగుపరచబడిన రబ్బరు సైడ్ బేరర్
క్ర.సం.: 06 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 2 25264836,27. 05.2026 సంక్షిప్త వివరణ: Tap changer కోసం IOH కిట్
క్ర.సం.: 07 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 25264512, 28.05.2026 సంక్షిప్త వివరణ: Reverser/CTF కోసం Mobile contact segment అసెంబ్లీ
క్ర.సం.: 08 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 29261028, 28.05.2026 సంక్షిప్త వివరణ: 3-phase Traction Motor Bearing సెట్
క్ర.సం.: 09 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 29261003, 29.05.2026 సంక్షిప్త వివరణ: Loco పై బఫర్ అసెంబ్లీ (అధిక సామర్థ్యం మరియు దీర్ఘకాలిక మన్నిక గలది)
క్ర.సం.: 10 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 6026PT011, 15.06.2026 సంక్షిప్త వివరణ: H-beam sleepers పై అమర్చే Zero toe load fastenings
క్ర.సం.: 11 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66266478, 15.06.2026 సంక్షిప్త వివరణ: TM కోసం LORAM తయారీ విడిభాగాల సేకరణ
క్ర.సం.: 12 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66266326, 16.06.2026 సంక్షిప్త వివరణ: TM కోసం CRCCHTEC తయారీ విడిభాగాల సేకరణ
క్ర.సం.: 13 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66266316 , 11.06.2026 సంక్షిప్త వివరణ: TM కోసం JSC Kalugaputmash తయారీ విడిభాగాల సేకరణ
క్ర.సం.: 14 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66265743, 09.06.2026 సంక్షిప్త వివరణ: TM కోసం విడిభాగాల సేకరణ.
క్ర.సం.: 15 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 31263259, 28.05.2026 సంక్షిప్త వివరణ: Knorr bremse తయారీ బ్రేక్ కాలిపర్
క్ర.సం.: 16 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 31261011, 08.06.2026 సంక్షిప్త వివరణ: ప్రాథమిక సస్పెన్షన్ కోసం టాప్ స్ప్రింగ్ ప్యాడ్
క్ర.సం.: 17 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 60266057, 16.06.2026 సంక్షిప్త వివరణ: RDSO డ్రాయింగ్ సంఖ్య T-3912 ప్రకారం ప్లేట్ స్క్రూల సేకరణ
క్ర.సం.: 18 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 33261164, 01.06.2026 సంక్షిప్త వివరణ: ఫ్లెక్సిబుల్ జాయింట్
క్ర.సం.: 19 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 33261605 , 01.06.2026 సంక్షిప్త వివరణ: తప్పక మార్చాల్సిన కిట్
క్ర.సం.: 20 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 33261653, 26.05.2026 సంక్షిప్త వివరణ: బయటి బ్రాకెట్ (RH)
క్ర.సం.: 21 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 33261693, 28.05.2026 సంక్షిప్త వివరణ: బయటి బ్రాకెట్ (LH)
క్ర.సం.: 22 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 6026PT025, 22.06.2026 సంక్షిప్త వివరణ: మెటల్ లైనర్ RDSO డ్రాయింగ్ సంఖ్య T-3738
క్ర.సం.: 23 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 38262348, 26.05.2026 సంక్షిప్త వివరణ: ప్రెషర్ ట్రాన్స్‌ఫార్మర్
క్ర.సం.: 24 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 38262060, 04.06.2026 సంక్షిప్త వివరణ: ప్యానెల్‌తో కూడిన ఫ్లాప్ డోర్ ఫ్రేమ్
క్ర.సం.: 25 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 38261060, 03.06.2026 సంక్షిప్త వివరణ: POH కిట్-10 అంగుళాల BMBS సిలిండర్
క్ర.సం.: 26 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 38261636, 08.06.2026 సంక్షిప్త వివరణ: అడాప్టర్, ఐసోలేటింగ్ కాక్ మరియు గాస్కెట్‌తో కూడిన డిస్ట్రిబ్యూటర్ వాల్వ్
క్ర.సం.: 27 టెండర్ సంఖ్య & గడువు తేదీ: 66266215, 09.06.2026 సంక్షిప్త వివరణ: TM కోసం గేర్‌బాక్స్ & యాక్సిల్ విడిభాగాల సేకరణ

సవరణ
1) టెండర్ ప్రకటన నం. 05, తేదీ 01.05.2026 నాటి టెండర్ నం. SCR26 CAPTCTT (గడువు తేదీ 22.05.2026) ను, టెండర్ నం. SCR-26-CAP-TCTT గా చదవగలరు.
2) టెండర్ ప్రకటన నం. 04, తేదీ 24.04.2026 నాటి టెండర్ నం. 6026PT020 యొక్క గడువు తేదీని 26.05.2026 గాను; మరియు టెండర్ నం. 66265800 యొక్క గడువు తేదీని 25.05.2026 గాను చదవగలరు.
పైన పేర్కొన్న టెండర్లతో పాటు, రూ. 50 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇతర టెండర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.
వివరాల కోసం, దయచేసి పైన పేర్కొన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్ / సికింద్రాబాద్

టెండర్ నం. GTL-EM-11-2026-27
తేదీ : 08.05.2026
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / నిర్వహణ / గుంతకల్లు, భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, కింది పనుల కోసం ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
టెండర్ నం.: GTL-EM-11-2026-27 పని పేరు: గుంతకల్లు డివిజన్: అనంతపురం, శ్రీకాళహస్తి, కడప, తాడిపత్రి, మంత్రాలయం రోడ్, ధోన్ & ధర్మవరం రైల్వే స్టేషన్లలోని 12 మీటర్ల పాదచారుల వంతెనల వద్ద ఎస్కలేటర్ల (పైకి & కిందికి) ఏర్పాటు – విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. సుమారు విలువ (రూ): 2,08,86,581.69/-
టెండర్ ముగింపు తేదీ మరియు సమయం: 01-06-2026న 15.00 గం.లకు
టెండర్ బిడ్ దాఖలు చేయడానికి మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in లో లాగిన్ అవ్వండి.
టెండర్‌కు సంబంధించిన సవరణలు ఏవైనా ఉంటే, అవి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి. టెండర్ పత్రాన్ని, టెండర్దారులు http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
గమనిక: ఈ ఈ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ దాఖలు చేయడానికి, టెండర్దారు తప్పనిసరిగా చెల్లుబాటయ్యే DSC (డిజిటల్ సంతకం ధృవీకరణ పత్రం) కలిగి ఉండాలి.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్లు

ఇ-టెండర్ ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/05/OSW-SW/OT/2026-27 తేది:07.05.2026
భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున, దిగువ సంతకం చేసినవారు, దిగువ పేర్కొన్న పని నిమిత్తం 29.05.2026 తేదీన 15.00 గం.ల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 01 ఇ-టెండర్ నం.: etender No. C/E.29/Elec/M/SC/05/OSW-SW/OT/2026-27 ఇ-టెండర్ నం.: E-M-SC-05-OT-2026-27 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం – (i) భువనగిరి – భువనగిరి అవుట్‌పోస్ట్ వద్ద పురుషుల కోసం 8 పడకల RPF బ్యారక్‌ల నిర్మాణం (ii) DLS/KZJ - DLS/KZJ వద్ద ఉన్న RPF అవుట్‌పోస్ట్ భవనం యొక్క ఆధునీకరణ (iii) జమ్మికుంట – JMKT వద్ద CPWI కార్యాలయం మరియు షెడ్ నిర్మాణం (iv) మణుగూరు – MUGR రైల్వే కాలనీలో పాత రకం-I క్వార్టర్లు (B.No.8/1-5 & 19/1-3 = 08 యూనిట్లు) మరియు పాత రకం-II క్వార్టర్ల (B.No.3/1-4 = 04 యూనిట్లు) స్థానంలో కొత్త రకం-II క్వార్టర్ల నిర్మాణం (v) కరేపల్లి – DKJ-BDCR విభాగం – KRA – కరేపల్లి వద్ద SSE/P.Way కోసం ఒక రకం-IV క్వార్టర్ (1 సంఖ్య) మరియు JE/Pway కోసం ఒక రకం-III క్వార్టర్ (1 సంఖ్య) నిర్మాణం (vi) సంచాలన్ భవన్‌లో ప్రస్తుతం ఉన్న పాత లిఫ్టుల స్థానంలో 8 మంది ప్రయాణికుల సామర్థ్యం గల 2 లిఫ్టుల ఏర్పాటు మరియు RSB వద్ద ఉన్న కొత్త అనుబంధ భవనంలో 13 మంది ప్రయాణికుల సామర్థ్యం గల 2 లిఫ్టుల ఏర్పాటు (vii) చిత్తాపూర్ రన్నింగ్ రూమ్ వద్ద 6 మంది ప్రయాణికుల సామర్థ్యం గల ఒక లిఫ్టు ఏర్పాటు (viii) CHZ – చర్లపల్లి వద్ద కొత్త నమూనా డిజైన్ RPF పోస్ట్–ఆఫీస్ భవనం నిర్మాణం (ix) సికింద్రాబాద్ – TTE విశ్రాంతి భవనానికి అదనపు బ్లాక్ నిర్మాణం; ఇందులో 27 పడకలు (పురుష TTEలకు 14 పడకలు మరియు మహిళా TTEలకు 13 పడకలు, వీటికి ప్రత్యేక మరుగుదొడ్లు ఉంటాయి), ACలు, వంటగది, స్టోర్ గది, RO నీటి వసతి మరియు ఫర్నీచర్ సదుపాయాలు ఉంటాయి (x) KHNP – రకం-II క్వార్టర్ల నిర్మాణం – 07 సంఖ్యలు వద్ద KHNP (xi) సమగ్ర కమాండ్ నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం, Cyber Cell/SCR కోసం 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త భవన నిర్మాణం – విద్యుత్ సంబంధిత ఏర్పాట్ల ప్రతిపాదన. టెండర్ విలువ (రూ): 2,60,38,016.33 EMD (రూ): 5,20,800.00 CTF (రూ): 0.00. పనుల పూర్తి గడువు: 6 నెలలు.
1. టెండర్ నిబంధనలు మరియు ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ అయిన www.ireps.gov.in లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి. వీటిని అక్కడి నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే వాటిని వీక్షించవచ్చు.
2. ఈ టెండర్ ప్రకటన, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లోని Sr. DEE (Maintenance) వారి కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డుపై కూడా ప్రదర్శించబడింది; దీనిని పని దినాలన్నింటిలోనూ చూడవచ్చు.
3. ఎటువంటి కారణం చూపకుండానే ఈ టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ప్రత్యేకంగా ఉంది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M), సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నం. PCME/SCR/Mech/04/2026/WP-LGDS-RT తేదీ: 07.05.2026
భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, దిగువ సంతకం చేసినవారు, దిగువ పేర్కొన్న పని నిమిత్తం 01.06.2026 తేదీన 15.00 గం.ల వరకు ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 01 టెండర్ నం.: SCR/Mech/04/2026/WP-LGDS-RT తేది: 07.05.2026 పని పేరు: క్యారేజ్ వర్క్‌షాప్/లాలాగూడ వద్ద, Spec No.COFMOW/WP/500/2021/Rev0 ప్రకారం, కంప్యూటర్ ఆధారిత కొలత మరియు రికార్డింగ్ వ్యవస్థతో కూడిన, అలాగే Industry 4.0/రిమోట్ డయాగ్నస్టిక్ సౌకర్యాలు కలిగిన 500 టన్నుల సామర్థ్యం గల 'వీల్ ప్రెస్' యంత్రం యొక్క టర్న్‌కీ ప్రాతిపదికపై సరఫరా, స్థాపన మరియు ప్రారంభం. బిడ్ విలువ (రూ): 2,44,58,104.08/- టెండర్ ముగింపు తేదీ: 01.06.2026న 15.00 గం.లకు
మరిన్ని వివరాల కోసం దయచేసి http://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ / సికింద్రాబాద్
A247
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# అన్నాడిఎంకెలో చీలిక..

## ఆరుగురు ఎమ్మెల్యేలు టివికె అథవ్‌అర్జున్ టచ్‌లోకి

**చెన్నై, మే 9:** తమిళనాడు రాజకీయాల్లో ఊహించని రాజకీయం చోటు చేసుకుంటోంది. విజయ్‌కు వీసీకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్దం అవుతున్న వేళ అన్నా డీఎంకేలో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం పళిని స్వామికి సొంత ఎమ్మెల్యేలు షాక్ ఇచ్చారు. కీలక భేటీకి ఆ ఎమ్మెల్యేలు దూరమ య్యారు. వారంతా విజయ్ వైపు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలతో విజయ్ ప్రభుత్వ ఏర్పాటు సస్పెన్స్ వేళ రాజకీయం కొత్త మలుపులు తీసుకుం టోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలు వన్ ఇండియాలో పూర్తి వివరాలు తమిళనాడులో ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. అన్నా డీఎంకే లో చీలిక కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాల తరువాత అన్నా డీఎంకేలో ఒక వర్గం విజయ్ కు మద్దతు ఇచ్చేలా పళని స్వామి పైన ఒత్తిడి తెస్తోంది. ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను ఇప్పటి వరకు పుదుచ్చేరిలోని రిసార్ట్స్ లో ఉంచారు. శనివారం వారిని చెన్నైకు తీసుకువచ్చారు. వారితో భేటీ కోసం పళని స్వామి తన నివాసంలో కీలక భేటీ ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి విజయ్ కు మద్దతుగా నిలుస్తున్న వారిలో ఆరుగురు డుమ్మా కొట్టారు. సీనియర్ నేత ఆర్వీ షణ్ముగం నాయకత్వంలో ఆ ఆరుగురు మరో చోట భేటీ అయ్యారు. వీరిలో విజయ్ కు కుడిభుజంగా వ్యవహరిస్తున్న ఆదవ్ అర్జున్ అత్త లీమా రోజ్ కూడా ఉన్నారు. ప్రస్తుతం నెంబర్ గేమ్‌లో సమస్యలు ఎదుర్కొంటున్న విజయ్ కు ఈ చీలిక భవిష్యత్ లో మేలు చేసే అంశంగా భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాల తరువాత విజయ్ 108 సీట్లకే పరిమితం కావటం ప్రభుత్వం ఏర్పాటుకు 118 స్థానాలు కావాల్సి ఉండటంతో ఆర్వీ షణ్ముగం నాయ కత్వంలో వారంతా పళని స్వామి నిర్ణయాలను విభేదిస్తున్నారు. దీంతో వారిని ఉంచిన రిసార్ట్స్ వద్దకు వెళ్లిన పళని స్వామి ఒక్కొక్కరితో వేర్వేరుగా మాట్లాడారు. శనివారం చెన్నైలోని మరో రిసార్టుకు తరలించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని అంశాలు చర్చిద్దామని పళిని స్వామి ఆహ్వానించారు. s ఆ సమావేశానికి ఆరుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. ఆ ఆరుగురు విజయ్ సన్నిహిత నేత అదవ్ అర్జున్ తో టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో బల నిరూపణ సమయంలో వీరు విజయ్‌కు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముందుగా ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తి చేస్తే తరువాత రాజకీయం పై ఫోకస్ చేయాలని విజయ్ భావిస్తున్నారు.



# గవర్నర్ శుక్లాతో డా. గిరీష్‌సంఘీ భేటీ

## అగ్రసేన్ జయంతి వేడుకలకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** గవర్నర్ శివప్రతాప్ శుక్లాను అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి, వార్త దినపత్రిక సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ శనివారం లోక్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలో ఘనంగా నిర్వహించే మహారాజా అగ్రసేన్ 5,150వ జయంతి వేడుకలకు ఆయనను ఆహ్వానించారు. అక్టోబర్ 11(ఆదివారం)న జూబ్లీహిల్స్‌లోని అగ్రసేన్ విగ్రహం వద్ద అగ్రసేన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా అఖిల భారత వైశ్ ఫెడరేషన్ ప్రతినిధులు గోపాల్‌మోర్, నరేంద్ర గోయల్, సురేష్ అగర్వాల్, కెడి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి, వార్త దినపత్రిక సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ మహారాజా అగ్రసేన్ 5,150వ జయంతి వేడుకల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

# టిజి, ఏపి నుండి రూ.1.24 లక్షల కోట్లు వసూళ్లు

## ప్రస్తుత ఆర్థికంలో వృద్ధి రేటు పెరిగే అవకాశం

## ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పన్ను వసూళ్లలో వృద్ధి నమోదు అయ్యే ఛాన్స్ ఉందని రెండు రాష్ట్రాల ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ బత్తిన సురేష్ తెలిపారు. గత 2025-26 సంవత్సరానికి ఈ రెండు రాష్ట్రాల నుండి ఆదాయపు పన్ను కింద రూ.1.24 లక్షల కోట్లు వసూళ్లు అయ్యాయన్నారు. ఇందులో తెలంగాణ నుండి రూ.1.06 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుండి రూ.17 వేల కోట్లకు పైగా ఆర్జించినట్లు తెలిపారు. అంతకు ముందు ఏడాది కంటే 2025-26లో 3.4 శాతం మేర ఆదాయ పన్ను వసూళ్ల వృద్ధి నమోదైందన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025 పై దేశవ్యాప్త అవగాహన కార్యక్రమమైన ప్రారంభ్ 2026 లో భాగంగా హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ రెండు రాష్ట్రాల్లో ఇంకా రూ.11 వేల కోట్ల పన్ను బకాయిలు వసూలు కావాల్సి ఉందన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రెండు రాష్ట్రాల్లోని ఫార్మా, ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలపై దృష్టి పెట్టనున్నామని తెలిపారు. డిఫాల్టర్లను పట్టుకోవడానికి తమ శాఖ నిరంతరం మూడవ పక్షాల నుండి డేటాను సేకరిస్తోందని చెప్పారు. లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయడం వంటి అనుమానాస్పద విషయం ఏదైనా వారికి దొరికిన వెంటనే, వారు రంగంలోకి మూడవ పక్షాల నుండి సబంధిత డేటాను సేకరిస్తున్నామనా వెల్లడించారు. రాజకీయ నాయకుడైనా, వ్యాపార వేత్త అయినా, తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో ఆస్తులను చూపని వారికి నోటీసులు అందుతా యని ఆయన స్పష్టం చేశారు. పన్ను పరిధిలోకి రాకుండా తప్పించుకుంటున్న బ్యూరోక్రాట్లు, వ్యాపార దిగ్గజాలు, పారిశ్రామికవేత్తల విషయంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ట్రాకింగ్ సిస్టం పని చేస్తుందన్నారు. పన్ను చెల్లింపుదారులు తమ ఐటీ రిటర్న్‌లను దాఖలు చేయడంలో సహాయపడ టానికిగాను సరళీకరించబడిన కొత్త పన్ను విధానం అమలు నేపథ్యంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు గణనీయంగా పెరుగుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు. గత చట్టంతో పోలిస్తే, కొత్త ఐటీ చట్టం సెక్షన్ల సంఖ్యను 819 నుంచి 536కు తగ్గించినట్లు వివరించారు. ఈ ప్రక్రియను మరింత సరళతరం చేసే దిశగా ప్రతి రంగంలోనూ దాదాపు 50 శాతం తగ్గింపు ఉందన్నారు.

# వినయ్ రంజన్ భార్య హత్య కేసు..

# 'మాస్టర్ మైండ్ష్ కోసం పోలీసుల వేట!

## బెంగళూరులోని పనిమనిషి కల్పన భర్తపై అనుమానం

## నిందితులను పట్టుకొనేందుకు సరిహద్దుల్లో మాటువేసిన పోలీసులు.. 225 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), మే 9, ప్రభాతవార్త:** మాజీ ఐపిఎస్ వినయ్ రంజన్ రే సతీమణి తనూజరంజన్ హత్యను హత్యచేసి దోపిడికి పాల్పడిన సంఘటన వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌పై పోలీసులు ఇప్పుడు దృష్టి సారించారు. ఇంట్లో నమ్మకంగా పనిచేసే నేపాలి పనిమనిషి కల్పన భర్త బెంగళూరులో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ దిశగా తమ దర్యాప్తును ముమ్మరం చేశారు. మరోవైపు హత్య, దోపిడికి పాల్పడి పరారైన కల్పనతోపాటు మరో ముగ్గురితో కూడిన నేపాలి ముఠా కోసం ప్రత్యేక బృందాలు విమానాల్లో సరిహద్దులకు చేరుకొని వారిని పట్టుకొనేందుకు మాటు వేశాయి. సాంకేతికంగా నేరస్థుల జాడను అనసరిస్తున్న పోలీసులు కీలకమైన మూడు ప్రాంతాల్లో దృష్టి పెట్టాయి. నిందితులను పట్టుకొనేందుకు అన్ని



జూబ్లీహిల్స్‌లో సంఘటన జరిగిన ఇల్లు ఇదే. ఇన్‌సెట్- దోపిడీ అనంతరం మాస్క్ ధరించి పారిపోతున్న నిందితుడు (సిసిటివి చిత్రం)

ప్రయత్నాలను చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్ రోడ్ నంబరు 7 ప్లాట్ నంబరు 46లో నివసించే మాజీ అదనపు డీజీపీ వినయ్ రంజన్ రే ఇంట్లో పనిచేసే కల్పన మరో ముగ్గురితో కలిసి గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తరువాత 1.30 గంటల ప్రాంతంలో మరో ముగ్గురు నేపాలీలతో కలిసి తనూజరంజన్‌ను హత్య చేసి ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదుతో పరారైన విషయం విదితమే. కాగా సంఘటన నేపథ్యంలో మొదటి అంతస్థులో తనూజ రంజన్ ఒక్కరే ఉండటంతో ఈ దారుణం చోటుచేసుకొంది. ఆమె ఇద్దరు పిల్లలు రెండో అంతస్థులో ఉండటం, భర్త బెంగళూరులో చికిత్స పొందుతుండటంతో అదనుగా భావించిన కల్పన ఈ ఘాతుకానికి పాల్పడింది. కాగా దోపిడి అనంతరం పరారైన నిందితులు నేరుగా నడుచుకుంటూ జూబ్లీహిల్స్‌లోని సీవీఆర్ న్యూస్ ఛానెల్ సమీపానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఆటోలో రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. సాంకేతికత ఆధారంగా నిందితులు రైలులో నాగపూర్ వైపు వెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. మాజీ అదనపు డీజీపీని హతమార్చి దోపిడి చేయడంతో ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసు శాఖ సంఘటన వెనువెంటనే ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటుచేశాయి. ముంబై, లక్నో, ఢిల్లీలకు ఈ బృందాలను ఇప్పటికే పంపించారు. మరోవైపు కల్పన గత చరిత్రపై పోలీసులు దృష్టి సారించారు. కల్పన కాల్‌డేటాను పోలీసులు ఇప్పటికే విశ్లేషించారు. ఈ క్రమంలోనే అంత ధైర్యంగా కల్పన పథకం ఎలా వేసింది, ముగ్గురు అగంతకులతో కలిసి రెక్కీ నిర్వహించడం, ఇంట్లోకి తీసుకెళ్లి, దోపిడికి పాల్పడటం తదితర అంశాలన్నింటిని పోలీసులు లోతుగా విశ్లేషించారు. ఈ క్రమంలోనే ఈ పథకం వెనుక 'మాస్టర్ మైండ్ష్ ఉందనే అంచనాకు వచ్చారు. అందులో భాగంగానే బెంగళూరులో ఉన్న కల్పన భర్త కదలికలపై దృష్టి పెట్టారు. అక్కడికి మరో బృందాన్ని సైతం పోలీసులు పంపించారు. ఇక నిందితులు నాగపూర్ వైపు వెళ్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు నేపాల్, బీహార్ సరిహద్దులోనూ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. ముంబైలో ఆశ్రయం ఇచ్చే వారి వివరాలను ఇప్పటికే పట్టుబడిన పాతనేరస్థులను విచారించి గుర్తించారు. అక్కడ సైతం పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. కల్పన భర్త స్కెచ్ వేయడమే కాకుండా దోపిడిలో భాగస్వాములుగా ఉన్న మిగిలిన ముగ్గురు అగంతకులను అతనే పంపి ఉంటాడనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోడవడమే కాకుండా హత్య ఉన్న ప్రధాన సూత్రధారిని గుర్తించేందుకు పోలీసులు అవసరమైన పావులు కదుపుతున్నారు.

### ముగిసిన అంత్యక్రియలు

తనూజ రంజన్ మృతి నేపథ్యంలో బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆమె భర్త వినయ్ రంజన్ రే శుక్రవారం రాత్రి నివాసానికి చేరుకున్నారు. ఆయన భార్యను చూసి కన్నీరుమున్నీరు అయ్యారు. మరోవైపు జరిగిన సంఘటనపై పనిమనిషి కల్పన మరికొందరితో కలిసి తన తల్లిని కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి, ఇంట్లోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారని మృతిరాలి కుమార్తె సునంద రంజన్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు బీఎన్‌ఎస్ 103(1), 309(2)ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు తనూజ రంజన్‌కు శనివారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శనివారం ఉదయం ఇక్కడికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. కాగా నేపాలి ముఠా దాదాపు 225 గ్రాముల బంగారు ఆభరణాలు చోరి చేసుకొని వెళ్లినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. హత్య అనంతరం తనూజ రంజన్ మెడలోని మంగళసూత్రంతోపాటు మెడలోని బంగారు గొలుసును సైతం నిందితులు చోరి చేసుకెళ్లారు. నగదు ఎంత అనేది కుటుంబసభ్యులు స్పష్టత ఇవ్వాల్సి ఉందని ఒక పోలీసు అధికారి తెలిపారు.

# 12 నుంచి 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు

## ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసు కున్న నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్.ఓ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు పని వేళలను ఈ నెల 12వ తేదీ నుంచి పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పదిహేను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవసరమైతే మరింత సమయాన్ని పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను కూడా సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, వేగం, ప్రజలకు సౌకర్యం ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం పనిచేస్తోందని దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రిజిస్ట్రేషన్ల ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతును మంత్రి ఆదేశించారు.



# బంజారాహిల్స్‌లో నిలిచిపోయిన ఎపి సిఎం చంద్రబాబు కాన్వాయ్

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), మే 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయ్ బంజారాహిల్స్‌లో నిలిచిపోయింది. ఈ నెల 10(నేడు)న ప్రదాని మోడి నగర పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో పంజాగుట్ట మీదుగా బంజారాహిల్స్ రోడ్ నంబరు 3లో చంద్రబాబు కాన్వాయ్ ప్రయాణిస్తుంది. ట్రయల్ రన్ నేపథ్యంలో వాహనాలన్నింటిని నిలిపివేయడంతో చంద్రబాబునాయుడు కాన్వాయ్ సైతం నిలిచిపోయింది. దీంతో వాహనాల్లో ఉన్న ఎన్‌ఎస్‌జీ కమాండ్లతోపాటు చంద్రబాబు కిందకు దిగారు. ఎన్‌ఎస్‌జి కమాండ్లు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రధాని మోడికి సంబంధించి ట్రయల్ రన్ నడుస్తున్న విషయాన్ని అప్పటికే చంద్రబాబు సెక్యూరిటీ గుర్తించి తెలియజేశారు. అనంతరం చంద్రబాబు కాన్వాయ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది.

# కామారెడ్డిలో అక్రమ గ్యాస్‌ఫిల్లింగ్ స్టేషన్‌లో పేలుడు

## మూడు కార్లు, బైక్ దగ్ధం


**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా దేవునపల్లి గ్రామంలో శనివారం ఉదయం అక్రమ ఎల్‌పిజి గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రంలో పేలుడు సంభవించి మూడు కార్లు, ఒక బైక్ పూర్తిగా కాలిపోయాయి. శ్రీశైలం అనే వ్యక్తి కొంతకాలంగా తనకు తెలిసిన వ్యక్తుల నుంచి గృహావసరా లకు వాడే ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసి, అందులోని గ్యాస్‌ను కార్లకు అక్రమంగా ప్రమాదకర పరిస్థితుల్లో బదలీ చేస్తున్నాడు. శనివారం ఉదయం ఒక కారుకు ఇదే విధంగా సిలిండర్ నుంచి గ్యాస్‌ను కారులో నింపు తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రమాదాన్ని పసి గట్టిన నిర్వా హకుడు శ్రీశైలంతోపాటు గ్యాస్ నింపుకునేందుకు వచ్చిన కారు యజమాని దూరంగా వెళ్లడంతో తప్పించుకున్నారు. కాగా ఈ మంటల ధాటికి సిలిండర్ పేలడతో గ్యాస్ నింపుకునేందుకు వచ్చిన కారుతోపాటు పక్కనే వున్న మరో రెండు కార్లు, బైక్ కాలిపోయాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులతోపాటు అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన రంగంలో దిగి అగ్నిమాపకయంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనకు సంబంధించి అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం నడుపుతున్న శ్రీశైలంపై దేవునపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# దేశం మొత్తం తిరుగుతా.. మోడీని ఎండగడతా

## జనగణనలో బిసి కులగణన చేపట్టాలి

## బిసిల అభ్యున్నతి జరగాలంటే వారి జనాభా ఎంతుందో తేలాలి

## విహెచ్ ఆమరణ దీక్షకు రాజకీయాలకు అతీతంగా మద్దతు



ప్రభుత్వ సలహాదారు విహెచ్ దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే, పిసిసి ఒబిసి చైర్మన్ శంకరయ్య తదితరులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద శనివారం ఆయన దీక్షకు దిగారు. జాతీయ జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన దీక్షను ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల అభ్యున్నతి జరగాలంటే, ముందుగా వారి జనాభా ఎంతుందో స్పష్టంగా తెలియాలని విహెచ్ వాదిస్తున్నారు. ఈ విషయంలో స్పష్టత ఇచ్చిన తర్వాతే ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌కు రావాలని వీహెచ్ గతంలోనే అల్టిమేటం ఇచ్చారు. ఈ లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, తాను రాసిన లేఖలకు జవాబు లేకపోవడంతో ఆయన శనివారం దీక్షను ప్రారంభించారు.

### రాజకీయాలకు అతీతంగా విహెచ్‌కు మద్దతు..

వి.హనుమంతరావు చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీతో సహా పలు రాజకీయ పార్టీలు, బిసి సంఘాల నేతలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శంకరయ్య, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మండలి బిఆర్‌ఎస్ శాసన మండలి పక్ష నాయకుడు మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కన్వీనర్లు ధనలక్ష్మి, కే.వెంకటేష్, సంతోష్, బిసి సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్, గుజ్జ కృష్ణ, మేకపోతు నరేందర్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతె రోహిత్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్,, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

### విహెచ్ దీక్షకు సిపిఎం మద్దుతు: జాన్‌వెస్లీ

జనగణనలో కులగణన కూడా చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విహెచ్ చేస్తున్న అమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయనకు సంఘీబావం ప్రకటించి మాట్లాడుతూ జనగణనలో కులగణన చేస్తామని ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం, ఎన్నికలు అయ్యాక కులగణన జరపకుండా కేవలం జనగణన జరుపుతున్నారని విమర్శించారు.

